MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 05-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సూరారం అంగన్‌వాడీల్లో ఏం జరుగుతోంది..?

- పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తున్నారా?
- పౌష్టికాహారం పేరుతో నాణ్యత లేని ఆహారం ఇస్తున్నారా?
- తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం చెప్పేదేవరు?
- పౌష్టికాహారం పంపిణీలో పారదర్శకతపై నిలువెత్తు ప్రశ్నలు

6లో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రస్తుతం చర్చ మొదలైంది. చిన్నారులకు పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాల్లో గుడ్ల నాణ్యత, సరఫరా, నిల్వ, పంపిణీ విధానంపై తల్లిదండ్రులు ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు సమాచారం.

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి







## దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా

2లో

## మేడ్చల్‌లో అగ్ని ప్రమాదం.. రెండు ఫర్నిచర్ దుకాణాలు దగ్ధం.. లక్షల్లో ఆస్తి నష్టం

మేడ్చల్ : హైదరాబాద్ నగర శివారు మేడ్చల్ పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో రెండు ఫర్నిచర్ దుకాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. స్థానికులు, అగ్నిమాపక శాఖ అధికారుల కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో పారిశ్రామిక వాడలోని 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన తాత్కాలిక షెడ్లలో ఏర్పాటు చేసుకున్న రెండు ఫర్నిచర్ దుకాణాల్లో మంటలు చెలరేగాయి. దుకాణాల్లో ఉన్న సోఫాలు, మ్యాట్రిసెస్ ల్లో ఉన్న ఫోమ్, రెగ్జిన్, కొబ్బరి నార కారణంగా కొద్ది సమయంలోనే మంటలు వ్యాపించి, రెండు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో మంటలను ఆర్పడంతో పక్కనే ఉన్న మరో దుకాణానికి ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో రెండు ఫర్నిచర్ దుకాణాల్లోని ఫర్నిచర్ పూర్తిగా దగ్ధం కావడంతో దాదాపు రూ.20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని అంటున్నారు. కాగా, స్థానిక పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 03:** ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉద్యోగ, ఆరోగ్య, నివాస భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఆరోగ్య సదుపాయాలు కల్పిస్తూ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఎలాంటి జాప్యం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు అందించాలని అన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థలపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగుల ఆర్థిక భద్రతకు తగిన వేతన విధానాన్ని అమలు చేయడంతో పాటు పని గంటలు,



సెలవులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని మెట్టు శ్రీధర్ కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే జర్నలిస్టు సంఘాలతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన 62 మంది రైతులకు ఆదివారం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. వెల్దండ రైతు వేదిక వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, యువ నాయకులు పడకంటి వెంకటేష్, మేనేజర్ శరత్, వీఏఓలు హైమావతి, జ్యోతి, గ్రామస్తులు కొంగల్ల మల్లయ్య, గుత్తి సత్యనారాయణ, దుబ్బ ఎల్లయ్య, సతీష్ కుమార్, రౌతు మహేశ్వర్ గౌడ్, కొంగల్ల ఆనంద్, గుత్తి శ్రీశైలం, గుత్తి రామకృష్ణ, బంద శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# మేళ్లవాయిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం కేంద్రంలోని మేళ్లవాయి గ్రామంలో దివ్యచక్ర ట్రస్ట్ చారిటబుల్ నిర్వాహకులు సి హెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో శ్రీ హిత హాస్పిటల్ చైతన్యపురి హైదరాబాద్ సౌజన్యం వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ శివప్రసాద్ ఈ ఎన్ టి, జనరల్ సర్జన్, డాక్టర్ శ్రీకాంత్ ఎం డి వైద్యులు ఉచిత శిబిరానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారు కూడా వచ్చినటువంటి వారికి సుమారు 300 మందికి పైగా ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని వైద్య చికిత్సలు నిర్వహించి వారి రుగ్మతకు తగిన మందులను అందజేసి, వాటిని వాడే విధానం తగిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఇచ్చారు. మారుమూల గ్రామాలలో ఉండేటటువంటి మాలాంటి సామాన్య ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినందుకు వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలందరూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఎం డి తో పాటు డా"విద్యాసాగర్ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి దేవేందర్, వైద్య సిబ్బందికి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# పేదరికాన్ని అధిగమించి వైద్య విద్యలోకి సౌమ్య

**నీట్‌లో ప్రతిభ.. సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన వాటం సౌమ్య పేదరికాన్ని అధిగమించి పట్టుదలతో చదివి నీట్‌లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఎంబీబీఎస్ సీటు సాధించింది. నీట్‌లో 720 మార్కులకు 315 మార్కులు సాధించిన సౌమ్యకు సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ ఆదివారం సౌమ్యను ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సౌమ్య పేద కుటుంబం నుంచి వచ్చి ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని బాలాజీ సింగ్ అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదని, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గొడుగు భానుచందర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంక అరవింద్ గౌడ్, మక్బూల్, మాణిక్యం, శ్రీశైలం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభలో బహిరంగంగా దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించి, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రోజురోజుకూ దేశంలో, రాష్ట్రంలో దళితులు, దళిత మహిళలు, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతుండటం ఆందోళనకరమని నర్సింహ అన్నారు.

# చెర్కూర్ గ్యార్మి ఉత్సవాల్లో గోలి శ్రీనివాస్ రెడ్డి

**ముస్లిం సోదరులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామంలో ఎండీ అలీలుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోవాలని కోరారు. కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి, చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు భీమయ్య గౌడ్, జ్యోతి నిరంజన్, చందు నాయక్, మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జోగయ్య, మాజీ సర్పంచులు అంజి నాయక్, శంకర్ నాయక్, డీలర్ మైసయ్య, ఉపసర్పంచ్ కొండల్, మాజీ ఉపసర్పంచులు నరసింహ ముదిరాజ్, నర్సింహా, వార్డు సభ్యులు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్, కేశమోని జంగయ్య, ఆనంద్, పోలె అశోక్, గొర్రె జంగయ్య, సత్యం, మీసాల రాజు, రామరాజు, అల్లె సందీప్, గాంధ్ల జంగయ్య, గుదె వెంకటయ్య, జంగిలి యాదగిరి, మత పెద్దలు ఎండీ స్రైలాబ్, ఎండీ బాబా, ఎండీ గౌస్, ఎండీ సభిల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగయ్య, సతీష్, సుభాష్, కృష్ణ, గణేష్, శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## చెవిటి, మూగ విద్యార్థులతో గుర్రం సాయి తేజ పద్మజల కుమారుడు విశ్వలోచన జన్మదిన వేడుకలు...

**మల్లేపల్లి సోలిడార్ మూగ చెవిటి విద్యార్థులకు భోజనం ఏర్పాటు ...**

**మల్లేపల్లి టౌన్ అక్టోబర్ 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మూగ చెవిటి విద్యార్థుల కోసం సంపాదనలో కొంత భాగం మూగ చెవిటి విద్యార్థులకు దాతృత్వాన్ని అందించాలని, విద్యకు వైకల్యం అడ్డు రాకూడదని సాధారణ విద్యార్థులతో పాటు మూగ చెవిటి విద్యార్థులు సైతం లక్ష్యసాధనలో పోటీ పడుతున్నారని సోలిడార్ మూగ చెవిటి పాఠశాల డైరెక్టర్ దార్ల భాస్కర్ అన్నారు. హైదరాబాద్ కు చెందిన గుర్రం సాయి తేజ పద్మజల కుమారుడు గుర్రం విశ్వలోచన జన్మదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండలంలోని సోలిడార్ మూగ చెవిటి పాఠశాలలోని విద్యార్థులకు ఆదివారం మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా చిరంజీవి గుర్రం విశ్వలోచన కు విద్యార్థులు మూగ సైగలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని అందరితో సమానంగా అన్ని రంగాలలో రాణించేందుకు విద్యను అభ్యసిస్తూ చురుకైన పాత్రను పోషిస్తున్నారని వారు తెలిపారు. మూగ చెవిటి విద్యార్థుల పట్ల ప్రేమ జాలి దయ చూపిస్తూ సానుభూతిని తెలియజేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అండగా నిలబడాలని అన్నారు. పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాల ముఖ్యమైన రోజులలో విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. సురేష్, తిరుపతి, కిషోర్, కవిత, మునిసి అంజన్ , పగిడిమర్రి యాదగిరి, బత్తుల సురేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా చిత్రియాల గ్రామ వాసికి ది బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ అవార్డు..

**ఎక్స్ పో భరత్ కళా పురస్కార్ 2026 అవార్డు అందుకున్న సుగూరి మంజునాథ్ గౌడ్...**

**ఈ అవార్డు నా బాధ్యతను పెంచింది.. అవార్డు గ్రహీత సుగూరి మంజునాథ్ గౌడ్...**

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 4 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన సుగూరి వెంకటయ్య కుమారుడు సుగూరి మంజునాథ్ గౌడ్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ 'ది బెస్ట్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్' అవార్డును శనివారం హైదరాబాదులో శంషాబాద్ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్లో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవార్డు నా బాధ్యతను పెంచిందని, నా యొక్క కర్తవ్యం లో నాణ్యమైన సేవలు అందించడం కోసం నన్ను నేనుమెరుగుపరచుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. నన్ను గుర్తించి నాకు ఎక్స్పో భరత్ కళా పురస్కార్ 20 26 అవార్డు అందించిన తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి రావర్తి శ్రీనివాస్ గౌడ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుసేన్ ఖాన్ నిర్వహించిన కేరళ సంప్రదాయ కళలపై జరిగిన ఫోటో వర్క్‌షాప్‌లో పాల్గొని స్పాట్ కాంపిటీషన్‌లో బహుమతి సాధించడం కథాకళి, తెయ్యం, కడియారపట్టు మరియు ట్రావెలింగ్ వంటి అంశాలపై ఈ వర్క్‌షాప్ నిర్వహించబడిందని తెలియజేశారు.



# ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు.. ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** రంగారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు, ఎంపిటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రజా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతుగంటి శంకర్, పట్టణ అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టపాకాయలు కాల్చి కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు గూడూరు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలోనూ పార్టీని వీడకుండా బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ తనవంతు కీలక పాత్ర పోషించారని తెలిపారు. కడ్తాల్ పట్టణానికి వార్డు సభ్యుడిగా, ఉప సర్పంచ్‌గా, ఎంపిటీసీగా పనిచేస్తూ ప్రజలకు విశేష సేవలందించారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. కడ్తాల్ గ్రామాన్ని రంగారెడ్డి జిల్లాలో కలపడంతో పాటు, తనకున్న పరిచయాలు, రిఫరెన్స్‌తో కడ్తాల్‌ను మండలంగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడిగా గూడూరు శ్రీనివాస్ రెడ్డికి మంచి గుర్తింపు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగించినా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పార్టీ కోసం విశేషంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. అనంతరం గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని కోరారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బీచ్యా నాయక్, సత్యం యాదవ్, జహంగీర్ బాబా, పిప్పళ్ల యాదయ్య, వడ్డే రాజు, రవి, మంకీ శ్రీను, భానుకిరణ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్, భరత్ యాదవ్, బాలకృష్ణ, శ్రీకాంత్, మహేష్, కుమార్, సేవ్య, రామకృష్ణ, సందీప్, సత్యం, రమేష్, రఫీక్, నరేందర్, నరేష్, మణి, సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఓయూలో అక్టోబర్ 6న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభ

**మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలి**

**ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** తరతరాలుగా కొనసాగుతున్న కుల వివక్ష, పేదరికం, పీడన, అణిచివేతల నుంచి విముక్తి పొంది అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఎంఆర్‌పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి పునర్నిర్మించాలని ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్, అనుబంధ విభాగాల సమావేశాన్ని మండల అధ్యక్షులు వస్పుల శ్రీరామ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాలుగా పోరాడి విజయాన్ని సాధించిన ఎంఆర్‌పీఎస్ ఉద్యమం, ఇకపై అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం బలమైన ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తుందని తెలిపారు. విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి మాదిగ విద్యార్థులను ఒక శక్తిగా మలచాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఆర్‌పీఎస్‌కు అనుబంధంగా ఉన్న ఎంఎస్ఎఫ్‌ను బలోపేతం చేయాలని, ఎంఎస్ఎఫ్ ఇప్పటికే అనేక ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. దేశంలో సుదీర్ఘకాలంగా సామాజిక విద్యార్థి సంఘంగా కొనసాగుతున్న చరిత్ర ఎంఎస్ఎఫ్‌కు ఉందన్నారు..ఎస్సీ వర్గీకరణ ఫలితంగా గత విద్యా సంవత్సరం, ప్రస్తుత విద్యా సంవత్సరంలో మాదిగ విద్యార్థులకు గణనీయమైన అవకాశాలు లభించాయని తెలిపారు. వర్గీకరణ ఫలాలు పొందిన మాదిగ విద్యార్థులంతా జాతి భవిష్యత్తు కోసం ఎంఎస్ఎఫ్‌లో చేరి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కాకపోవడంతో మాదిగలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి అన్ని వర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తామని తెలిపారు. బలహీనంగా ఉన్న విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి, అన్ని విద్యార్థి సంఘాలకు నాయకత్వం వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభ నిర్వహిస్తున్నట్లు రాగల్ల ఉపేందర్ మాదిగ తెలిపారు. ఈ సదస్సుకు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఆమనగల్లు మండలంలోని మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, ఎంఆర్‌పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ, విజయ్ మాదిగ ఉపాధ్యక్షులు మంద రాకేష్ మాదిగ, ఉపాధ్యక్షులు జంతిక విజయ మాదిగ, ఉపాధ్యక్షులు కావలి సూరి మాదిగ, ప్రధాన కార్యదర్శి పసుపుల సాంసంగ్, వస్ ప్లస్ శివరాం మాదిగ, కంబాలపల్లి పర్వతాలు మాదిగ, భరత్ మాదిగ, సైదులు మాదిగ , పసుపుల చరణ్ మాదిగతదితరులు పాల్గొన్నారు.



# రైతు బిడ్డ లయన్ పసుల లక్ష్మారెడ్డికి డాక్టరేట్

- విద్యారంగంలో విశిష్ట సేవలు..
- బాలికల విద్యపై పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ గుర్తింపు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రైతు కుటుంబం నుంచి ఎదిగి విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ విద్యావేత్త, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మాజీ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేయనుంది. "ఆంధ్రప్రదేశ్‌లో బాలికల విద్యా వ్యాప్తిలో సర్వశిక్షా అభియాన్ పాత్ర" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా పత్రానికి గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. నవంబర్ 28న కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న స్నాతకోత్సవంలో ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. కల్వకుర్తికి చెందిన రైతు కుటుంబంలో జన్మించిన లయన్ పసుల లక్ష్మారెడ్డి, రైతు కీ.శే. పసుల బాల్‌రెడ్డి--రాధమ్మ దంపతుల పెద్ద కుమారుడు. విద్యారంగంపై ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన ఎం.ఎస్సీ, ఎం.ఈడీ, డీఈఈ, ఎల్ఎల్‌బీ విద్యార్హతలు సాధించారు. ప్రభుత్వ సేవలో సుమారు 10 సంవత్సరాల 4 నెలల పాటు జూనియర్ లెక్చరర్‌గా సేవలందించారు. అనంతరం పాఠశాల విద్యాశాఖలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా హైదరాబాద్‌లో సుమారు 7 సంవత్సరాల 7 నెలలు విధులు నిర్వహించారు. తదుపరి శ్రీకాకుళం, నల్గొండ, మెదక్ జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారిగా సేవలందించారు. వరంగల్, హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా సుమారు 5 సంవత్సరాల 5 నెలలు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం అదనపు సంచాలకులుగా పదోన్నతి పొంది 2013 మే 31న పదవీ విరమణ చేశారు. విద్యాశాఖలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా శ్రీకాకుళం, నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాల్లో బెస్ట్ ఆఫీసర్ అవార్డులు అందుకున్నారు. 2007లో అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ గోల్డ్ మెడల్‌ను కూడా అందుకున్నారు. సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న లయన్ పసుల లక్ష్మారెడ్డి 2024--25 సంవత్సరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులుగా సేవలందించారు. సుదీర్ఘ విద్యారంగ అనుభవం, పరిపాలనా నైపుణ్యంతో పాటు బాలికల విద్యపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, మల్టిపుల్ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, పీడీజీ లయన్ గ. చెన్నకిషన్ రెడ్డి, లయన్ జూలూరు రమేష్ బాబు, లయన్ డాక్టర్ మురళీధర్ పోల, లయన్ జూలూరు లింగయ్య, లయన్ జూలూరు రమేష్, లయన్ కృష్ణమూర్తి, లయన్ రామ్మోహన్ రావు, క్లబ్ అధ్యక్షులు లయన్ అంగలి బాలకృష్ణ, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, లయన్ బండెల రాంచంద్రారెడ్డి, లయన్ వెంకటేష్ బావండ్ల, లయన్ కె. గోవర్ధన్ రెడ్డి, లయన్ పాషా తదితరులు లయన్ పసుల లక్ష్మారెడ్డిని అభినందించారు. రైతు కుటుంబం నుంచి విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పరిపాలనా రంగంలో విశిష్ట సేవలందించడంతో పాటు పరిశోధన ద్వారా డాక్టరేట్ సాధించడం కల్వకుర్తి ప్రాంతానికి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్‌కు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# ప్రైవేట్ వైద్యులపై దాడులు ఆపాలి

## అనుభవజ్ఞులైన వైద్యులను అవమానించేలా ప్రచారం చేయడం సరికాదు: పత్య నాయక్




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ప్రైవేట్ ఆసుపత్రులపై అధికారులు నిర్వహిస్తున్న తనిఖీలు, దాడుల పేరుతో అనుభవజ్ఞులైన వైద్యులను అవమానించేలా పత్రికల్లో ప్రచారం చేయడం సమంజసం కాదని ప్రైవేట్ ఆసుపత్రుల రాష్ట్ర నాయకులు పత్య నాయక్ అన్నారు ఆమనగల్లు పట్టణంలో కల్వకుర్తి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ.. వైద్య వృత్తినే నమ్ముకుని 40--50 సంవత్సరాలుగా అనుభవంతో ప్రజలకు వైద్యం అందిస్తున్న వైద్యులపై తనిఖీల సందర్భంగా లేనిపోని ఆరోపణలు చేస్తూ, స్టెరాయిడ్లు తదితర అంశాలను ఆపాదిస్తూ పత్రికలకు ఎక్కించడం సరికాదన్నారు. అధికారులు వాస్తవాలను పూర్తిగా పరిశీలించిన అనంతరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, ఫార్మ్‌డీ, బీయూఎంఎస్, బీపీటీ తదితర కోర్సులను ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలల్లో చదివి పట్టాలు పొందిన వైద్యులు, తమ విద్యార్హతలకు అనుగుణంగా సేవలు అందించే విషయంలో స్పష్టత అవసరమన్నారు. వైద్య విద్యకు సంబంధించిన నిబంధనలపై అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఏ వ్యవస్థలోనైనా అక్కడక్కడ వ్యక్తిగత తప్పిదాలు జరగడం సహజమేనని, ఎవరో ఒక వ్యక్తి చేసిన తప్పిదాన్ని మొత్తం వైద్య వ్యవస్థకు ఆపాదించడం సరికాదని పత్య నాయక్ పేర్కొన్నారు. ప్రైవేట్ వైద్యులపై చర్యలు తీసుకునే ముందు వాస్తవాలను నిర్ధారించి, నిబంధనల ప్రకారం వ్యవహరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించకుండా అధికారులు సంయమనంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఇకపై ప్రైవేట్ ఆసుపత్రులపై ఇదే విధంగా దాడులు కొనసాగితే వైద్యులు, ఆసుపత్రుల సమస్యలపై ప్రభుత్వ స్థాయిలో తమ ఆందోళనను తెలియజేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, కల్వకుర్తి, తలకొండపల్లి, వెల్దండ, కడ్తాల్, మాడుగుల తదితర మండలాలకు చెందిన సీనియర్ వైద్యులు స్వామి, శేఖర్, వెంకటాచారి, ప్రసాద్, రమేష్, రాంచందర్ నాయక్, వెంకటేష్, పర్వతాలు, శ్రీనివాస్ గుప్తా, కృష్ణా నాయక్, కృష్ణ, విజయ్, శ్రీశైలం, తుమ్మల రమేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి వివిధ మండలాలకు చెందిన సుమారు 500 మంది వైద్యులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల పక్షం నవతెలంగాణ
## సిపిఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల పక్షంగా నిజాలను నిర్భయంగా తెలియజేస్తూ ప్రజలను నిత్యం చైతన్యవంతం చేస్తున్న నవతెలంగాణ తెలుగు దినపత్రికలో ప్రతి ఒక్కరు చందాదారులుగా చేరాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలో నవతెలంగాణ దినపత్రిక క్యాంపెన్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిత్యం ఎండగడుతూ, అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజా సంపదను కాపాడుతుందన్నారు. గ్రామాల పట్టణాలతో పాటు మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ పేదోడి సమస్యల పరిష్కార వేదికగా నిలబడుతుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను అధికారులు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అవినీతి, అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించేలా వారి ప్రతి కదలికను ప్రజలు ముందు ఉంచుతూ సమాజ హితానికి పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రజాస్వామ్య విలువలను, వ్యవస్థలను కాపాడడంతో పాటు పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల దోపిడీని ఎండగడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎటుకూరి రామారావు, పీర్లస్ చారి నేలకొండపల్లి పట్టణ కార్యదర్శి మందడపు మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ దసరా ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన

### ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ రామాలయంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రాచకొండ దసరా ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల్లో భాగంగా రాచకొండ రామాలయం వద్ద దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి,అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని కూడా అక్కడే నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మునుగోడు, చౌటుప్పల్, మర్రిగూడ, సంస్థాన్ నారాయణపురం, నాంపల్లి తదితర ప్రాంతాల్లో దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రాచకొండ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి,ఆలయ ప్రాంగణాన్ని సుందరీకరించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈఎల్‌వీ ఫౌండేషన్ సభ్యుడు అశోక్, అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి, రాచకొండ సర్పంచ్ జగన్, బండమీద కిరణ్, శంకర్, శరత్, బాలకృష్ణ, ముత్యాలు, గంజి సునీల్, నాగరాజు రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, అభిమానులు, తదితరులుపాల్గొన్నారు.



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని...

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (మాడుగుల):** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం రామదుగ్యాల గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతిని అందజేసి, ఇల్లు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి నాయక్, ఉప సర్పంచ్ సూదిని పురుషోత్తంరెడ్డి, వార్డు సభ్యులు భాస్కర్, రవి, బి. విజయ, ఈదయ్య, కార్యకర్తలు బి. మోహన్, బి. గణేష్, ఈ. భూపేష్, ఈ. రమేష్, వి. మహేష్, బి. ప్రకాష్, ఎస్. విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురునాథ్ చెరువు వాకింగ్ ట్రాక్‌లో స్వచ్ఛత కార్యక్రమం..

**స్వచ్ఛందశీగా పరిశుభ్ర కార్యక్రమం...**

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల మియాపూర్ సర్కిల్--48, డివిజన్--240 పరిధిలోని గురునాథ్ చెరువు వద్ద రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మన్నే నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని రోజులుగా వాకింగ్ ట్రాక్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, గ్లాస్ ముక్కలు, చెత్త, పొదలు, ఎండిన గడ్డి మరియు ఇతర వ్యర్థాలను గురునాథ్ చెరువు వాకర్స్, వాలంటీర్ల సహకారంతో తొలగించామనీ నరేందర్ తెలిపాడు. దాదాపు 1.5 కిలోమీటర్ల మేర ఉన్న వాకింగ్ ట్రాక్‌ను శుభ్రం చేసి, వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛంగా, సురక్షితంగా మరియు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామన్నాడు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ విభాగం అందించిన సహకారం ఎంతో అభినందనీయం. వారి సిబ్బంది సహకారంతో చెత్తను తొలగించి, ట్రాక్ పరిసరాలను మరింత శుభ్రంగా మార్చడం జరిగింధని పేర్కొన్నాడు. గురునాథ్ చెరువులో ప్రతిరోజూ 500 మందికి పైగా వాకర్స్ వాకింగ్ చేస్తుంటారు. వారి ఆరోగ్యం, సౌకర్యం మరియు పరిశుభ్రమైన వాతావరణం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపాడు.

**మన చెరువు -- మన బాధ్యత**

**మన ట్రాక్ -- మన ఆరోగ్యం**

మన పరిసరాలు -- మన స్వచ్ఛత అనే నినాదం తో చేపట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేసిన గురునాథ్ చెరువు వాకర్స్, వాలంటీర్లు మరియు శానిటేషన్ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు నరేందర్ ముదిరాజ్ తెలిపాడు.




# లీజు అగ్రిమెంట్ గడువు ముగిసినా ఖాళీ చేయకుండా హంగామా

**మాదాపూర్ లక్కీ రెస్టారెంట్ వివాదంలో కీలక ఆధారాలు బయటకు..**

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ లో ని లక్కీ మల్టీ కుజిన్ రెస్టారెంట్ వివాదంలో యజమానుల వాదనకు బలం చేకూర్చే అసలు డాక్యుమెంట్లు వెలుగులోకి వచ్చాయి. ఇది దాడి కాదు, అద్దె ఎగవేత వ్యవహారమని యజమానులు ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేశారు.పిల్లర్ నెం. 1723 వద్ద ఉన్న తమ స్థలాన్ని రవి, హరి తదితరులు మహమ్మద్ మన్సూర్ కు లీజుకు ఇచ్చారు. ఇందుకు సంబంధించి రూ.100 స్టాంప్ పేపర్ పై లీజు అగ్రిమెంట్ కూడా రాసుకున్నారు. అయితే అగ్రిమెంట్ గడువు ముగిసి సంవత్సరాలు అయినా, అద్దె చెల్లించకుండా, ఖాళీ చేయకుండా మన్సూర్ తాత్సారం చేస్తున్నాడని యజమానులు చెబుతున్నారు. అద్దె బకాయిలు, అగ్రిమెంట్ పత్రాలు, గతంలో చెల్లించిన చెక్కుల ఫోటోలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు జారీ చేసిన లిమేజర్ ఫుడ్ సేఫ్టీ లి నోటీసులు, ఖీూూా× లైసెన్స్ సస్పెన్షన్ ఉత్తర్వులను యజమానులు పోలీసులకు సమర్పించారు.



(Hereinafter referred to as **"LESSEES"** which expression shall include his heirs, executors, administrators, legal representatives and assignees of the OTHER PART.

WHEREAS the LESSORS is the land owner of the property bearing **H.No. 1-74/1 & 1-74/2, total land admeasuring 300 Sq. yards along with RCC Structure of Ground + 2 Floor, situated at Guttala Begumpet Village, Madhapur, Serilingampally Mandal, Rangareddy District, Telangana-500081.**

AND WHEREAS the LESSOR agreed to grant lease of the premises and the LESSEE has agreed to accept the lease of the **premises H.No. 1-74/1 & 1-74/2, total land admeasuring 300 Sq. yards along with RCC Structure of Ground + 1 Floor, situated at Guttala Begumpet Village, Madhapur, Serilingampally Mandal, Rangareddy District, Telangana-500081, consisting of Ground and First Floor. (Hereinafter called the Schedule Property)** for Business Purpose subject to the following terms and conditions.

Whereas the LESSORS are in possession of the premises as owner is entitled to let out the same.

**BOTH THE PARTIES HAVE AGREED FOR THE TERM SET BELOW:**

1. The LESSORS hereby confirms they are the absolute owner of the said property and in connection to lease the same on rent basis.
2. That the LESSEES shall pay a monthly rent of **Rs.3,50,000/- (Rupees Three Lakhs Fifty Thousand Only)** to the owner on or before **10th** day of every English calendar month, for a period of **11 months** by enhancing **10%** of yearly rent at every renewal and shall be extended with the mutual consent to the parties subject to enhancement of rent by mutual consent.
3. The LESSORS agreed to let out the LESSEES hereinafter referred to as the leased property and more specifically described in the schedule appended below on a monthly rent.
4. The agreement period will commence from **01st January 2025** and it is valid for a period of 11 months i.e. upto **30th November 2025.**
5. The LESSORS shall clear all the outstanding dues to any statutory agency, governmental agency or any other agency and handover the property to the LESSEES free from all encumbrances by **01st January 2025.**
6. That the LESSEES shall pay the electricity, maintenance and water charges to the concerned departments and shall handover the original bills and receipts to the owner for record purpose.
7. That the LESSEES shall use the leased premises for business purpose to run restaurant in the name and style of **M/s. LUCKY MULTI CUISINE RESTAURANT** and shall not use for any other purposes.
8. The LESSEES hereby agreed paid a refundable deposit of **Rs.3,00,000/- (Rupees Three Lakhs Only)** to the LESSORS. The above said deposit will not carry any interest and shall be refundable at the time of Vacating the premises or expiry of this lease agreement.

SAILAJA OGIRALA ... R.C. PURAM, HYDERABAD

Page 2 of 3

2

**ఫోటోలో కనిపిస్తున్న డాక్యుమెంట్లు ఇవేరి**

పలుమార్లు అద్దె చెల్లించాలని, స్థలం ఖాళీ చేయాలని కోరినా స్పందించకపోవడంతో తమ సొంత స్థలంలో రోడ్డు మరమ్మతుల నిమిత్తం జరిగిన చిన్న ఘర్షణను అడ్డం పెట్టుకుని, మన్సూర్ కావాలనే హంగామా సృష్టిస్తున్నాడని యజమానులు ఆరోపిస్తున్నారు.





పోలీసుల ప్రెస్ నోట్ లో కూడా ఇది యజమాని-అద్దెదారుల మధ్య అద్దె వివాదమే అని స్పష్టంగా పేర్కొన్నారు. అంతేకాకుండా అక్టోబర్ 3 అర్ధరాత్రి పెట్రోలింగ్ విధుల్లో ఉన్న మాదాపూర్ పోలీసులను సైతం మన్సూర్ తన భార్య, అనుచరులతో కలిసి అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడంతో పోలీసులు అతనిపై కూడా కేసు నమోదు చేశారు.అద్దె ఒప్పందం ఉండి, గడువు ముగిసినా అద్దె ఇవ్వకుండా, ఫుడ్ లైసెన్స్ సస్పెండ్ అయినా రెస్టారెంట్ నడుపుతూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. డాక్యుమెంట్ల ఆధారంగా నిష్పక్షపాత విచారణ జరిపి యజమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కుమారుడి జన్మదినం సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కంటి పరీక్షలు

**సేవా కార్యక్రమాలు నిర్వహించి జన్మదినాలు జరుపుకోవాలని సూచన...**

**మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు...**

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కుమారుడు సుమంత్ భార్గవ్, మరో కుమార సమానుడు అయిన ముత్యాల సాయినాథ్ రెడ్డి,జన్మదినం పురస్కరించుకొని ఆదివారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో సుమంత్ భార్గవ్ జన్మదిన వేడుకలను పారిశుద్ధ్య కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహిస్తూ జరిగిన కార్యక్రమంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన కుమారుల జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం తన పెద్ద కుమారుడు సుమంత్ భార్గవ్ ముత్యాల సాయినాథ్ రెడ్డి,పారిశుద్ధ్య కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. తన కుమారుడు తో పాటు సాయినాథరెడ్డి సైతం తన కుటుంబ సభ్యుడు అని అందుకే తన పుట్టినరోజు కూడా మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల సమక్షంలో కేకు కోసి జన్మదిన వేడుకలను నిర్వహించామని అన్నారు . ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ లు మాట్లాడుతూ.. పున్నసుమంత్ భార్గవ్, ముత్యాలసాయినాథ్ లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ చైర్పర్సన్ కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామదుర్గారెడ్డి ,డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, యాదమ్మ, జోత్స్న పార్వతి, పగిడిమర్రి రాధ, ఆప్తమాలిస్టు హరి, గాజుల సావిత్రి మురళి, నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, పులిజాల భవానీ జానీ,ముత్యాల చంద్రకళ రవి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# శరవేగంగా అభివృద్ధి పనులు

**ఇంజాపూర్‌లో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 4:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ తొర్రూరు డివిజన్ పరిధి ఇంజాపూర్‌లో ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణానికి మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులున్నా... స్థలం లేకపోవడంతో ఇన్నాళ్లు భవన నిర్మాణం ఆలస్యమైందన్నారు. తమ అభ్యర్థన మేరకు సీసీఎల్ఏ కమిషనర్ 21గుంటల భూమిని ప్రాథమిక పాఠశాలకు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కేవలం మణికొండ, ఇంజాపూర్‌లోనే పీఎంశ్రీ పథకం కింద నిధులు వచ్చాయన్నారు. ప్రహరీ, అదనపు గదులు, మూత్రశాలల కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కలెక్టర్‌ను కోరతామని తెలిపారు. అనంతరం తిరుమలనగర్, బాలాజీనగర్ కాలనీ, ఆపిల్ కాలనీ, సాయినాథ్ కాలనీ, శ్రీరంగాపురం, పోచమ్మబస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కొశికె ఐలయ్య, ఓర్సు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, బొక్క వంశీధర్‌రెడ్డి, మల్లెల బాలరాజు, గౌస్ పాషా, ప్రభాకర్‌రెడ్డి, రమణ, ఆంజనేయులు, నరేష్, సైదులు, నరేదర్‌రెడ్డి, వినోద్, పాండు, దశ్రు, ఎంఈవో జగదీశ్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఎస్ఎల్పీ చైర్మన్ సంరెడ్డి ధనలక్ష్మి, డీఈఈ వెంకటేశ్, సాంకేత్, డీసీ సత్యనారాయణరెడ్డి, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్, వాటర్ వర్క్స్ మేనేజర్ ఆసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో బీజేపీ జాతీయ నేత తల్లోజు ఆచారి

**వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను కలిసిన బీజేపీ నేత**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తలకొండపల్లి మండలంలోని వివిధ కార్యక్రమాల్లో బీజేపీ జాతీయ నేత తల్లోజు ఆచారి ఆదివారం పాల్గొన్నారు. వెల్జాల్ గ్రామంలో అబ్బాస్ నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వెల్జాల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సాధిక్ అలీ మాతృమూర్తి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మిడ్జిల్‌లో వెల్జాల్ గ్రామానికి చెందిన వసంత స్వామి యాదవ్ దంపతుల చిన్నారుల పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న తల్లోజు ఆచారి, చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే జిల్లా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పెరుమాళ్ల రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు, గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్, దళిత మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, హరికాంత్, బాలకృష్ణ, ఆరిఫ్, శ్రీశైలం యాదవ్, నర్సింహ, రాఘవేందర్, గౌడ్, నాయక్, రవి తదితరులతో పాటు యాదవ సంఘం నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సూరారం అంగన్‌వాడీల్లో ఏం జరుగుతోంది..?

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నిబంధనల ప్రకారం గుడ్లు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలు నాణ్యతతో అందేలా అధికారులు పర్యవేక్షించాలి.

**గుడ్లు వస్తున్నాయా..? నాణ్యత ఎలా ఉంది..?**

సూరారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న గుడ్ల నాణ్యత, సరఫరా తేదీ, నిల్వ విధానం, పంపిణీ రికార్డులను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్ల నాణ్యతపై ప్రశ్నలు తలెత్తిన సందర్భాలు వెలుగులోకి వచ్చాయి.

**రికార్డుల్లో ఒకటి.. క్షేత్రస్థాయిలో మరొకటా?**

కేంద్రాల్లో నమోదైన పిల్లల సంఖ్య, రోజువారీ హాజరు, వచ్చిన గుడ్ల సంఖ్య, పంపిణీ చేసిన గుడ్ల వివరాలను స్టాక్ రిజిస్టర్‌తో సరిపోల్చి చూడాల్సిన అవసరం ఉంది. అలాగే మెనూ ప్రకారం పిల్లలకు అందాల్సిన ఆహారం వాస్తవంగా అందుతోందా లేదా అన్నది కూడా పరిశీలించాలి. అధికారుల తనిఖీతోనే స్పష్టత సూరారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో, సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, గుడ్ల స్టాక్, నాణ్యత, హాజరు రిజిస్టర్, పంపిణీ రికార్డులు పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం



ఉంది. చిన్నారుల పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు స్పందించి, తల్లిదండ్రుల అనుమానాలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

# నిజాంనగర్ లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి నిర్ణయం...

- ఏకగ్రీవంగా గ్రామ సభ తీర్మానం...
- నిజాం నగర్ గ్రామ సర్పంచి వింజమూరు శశికళ శేఖర్...
- గ్రామ ప్రజా ఆరోగ్యం దృష్ట సంచలనమైన నిర్ణయం.
- గ్రామ ప్రజలందరూ సహకరించి, గ్రామ అభివృద్ధికి తోడ్పడండి..
- నిభందన అతిక్రమిస్తే 10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు.





గ్రామపంచాయతి కార్యాలయము, నిజాంనగర్
మం॥ గుండ్లపల్లి, (డిండి) జిల్లా నల్లగొండ. తెలంగాణ

శ్రీమతి వింజమూరి శశికళ
సర్పంచ్
సెల్ : 9640008048, 6281863340

తేది. 04 . 10 . 2026

- నిజాంనగర్ గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి నిర్ణయం...
- ఏకగ్రీవంగా గ్రామ సభ తీర్మానం...
- నిభందన అతిక్రమిస్తే 10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్య....
- ప్రజా ఆరోగ్యం దృష్ఞ నిర్ణయం.

నల్లగొండ జిల్లా డిండి (గుండ్లపల్లి)మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో తేది: 04-10-2026 ఆదివారం నుండి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు, యువత, మహిళల సమక్షంలో, గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ గారు పూర్తి స్థాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదం. బెల్ట్ షాపులతో పాటు నాటుసారా, గుడంబా తయారికి స్వస్తి పలకాలని నిర్ణయం తీసుకున్నారు.

మద్యపానం వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు ఏర్పడటమే కాకుండా యువత భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు మహిళల భద్రత, కుటుంబ సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది.

గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయం మేరకు గ్రామంలో ఈ నిర్ణయాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే **10.000/- రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు.** ఎవరైనా అమ్మినట్లు ఆదారాలతో నిరూపిస్తే వారికి **2000/- రూపాయలు నజరానా** ఇస్తామని ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని మద్యపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన గ్రామ నిర్మాణంలో మేమందరం కలిసి పనిచేస్తామని హామీ ఇవ్వటం జరిగింది.

"మద్యపాన రహిత గ్రామం – ఆరోగ్యకరమైన కుటుంబం" అనే లక్ష్యంతో గ్రామంలోని ప్రజలందరూ అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది.

ఇట్లు
V. Shashikala
సర్పంచ్
గ్రామపంచాయతి, నిజాంనగర్
మం॥ గుండ్లపల్లి(డిండి) జిల్లా నల్లగొండ.

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 04 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో (04-10-2026) ఆదివారం నుండి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు, యువత, మహిళల అభిప్రాయం మేరకు గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ గ్రామంలో పూర్తి స్తాయిలో సంపూర్ణ మద్యపాన నిషేదం. బెల్ట్ షాపులతో పాటు నాటుసారా, గుడంబా తయారికి స్వస్తి పలకాలని నిర్ణహించటం జరిగింది. మద్యపానం వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు ఏర్పడటమే కాకుండా యువత భవిష్యత్తుపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు మహిళల భద్రత, కుటుంబ సంక్షేమం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. కావున గ్రామంలో ఈ నిర్ణయాన్ని అతిక్రమించి మద్యం అమ్మితే పది వేల రూపాయలు జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే ఎవరైనా అమ్మినట్లు ఆదారాలతో నిరూపిస్తే వారికి రెండు వేల రూపాయలు నజరానా ఇస్తామని ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని మద్యపానానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, ఆదర్శవంతమైన గ్రామ నిర్మాణంలో మేమందరం కలిసి పనిచేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. మద్యపాన రహిత గ్రామం ఆరోగ్యకరమైన కుటుంబం అనే లక్ష్యంతో గ్రామంలోని ప్రజలందరూ నిర్ణహించటం జరిగింది..



# శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ ముగింపు వేడుకలు....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం, మాదాపూర్ లో గత పది రోజులుగా నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ నేటితో ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో భాగంగా ఈరోజు యూఎస్ఏ నుండి విచ్చేసిన కుమారి అంజలి సుఖవాసి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. అనంతరం సంగారెడ్డి మరియు సదాశివపేట నుండి విచ్చేసిన నాట్య గురువర్యులు శ్రీమతి జ్యోతి కులకర్ణి మరియు శ్రీమతి పూజ గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. శివాష్టకం, రామచంద్రాయ, కల్యాణ రామ, కృష్ణ శబ్దం, పరమ పురుషుడు మొదలైన అంశాలను సూర్యనాశి, శ్రీవల్లి, నివేదిత, రుచిత, సాయి దీప, హరిణి, మహాలక్ష్మి, ప్రణీత, మనుశ్రీ తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

# ఓబీసీ సింహ గర్జన సభలో తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (తలకొండపల్లి):** శంషాబాద్‌లో జరిగిన ఓబీసీ సింహ గర్జన బహిరంగ సభలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓబీసీల హక్కులు, జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, సామాజిక న్యాయం కోసం నిర్వహించిన ఈ సభకు తలకొండపల్లి మండలం నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై తమ మద్దతు తెలిపారు.

# కోతలు లేకుండా విద్యుత్ అందించాలి : మిరియాల వెంకటేశ్వర్లు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** కోతలు లేకుండా రైతులకు విద్యుత్ అందించాలని మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కోరారు. సుమారు 15 గంటలు కూడా విద్యుత్ అందకుండా ఉండేసరికి, వరి చెన్లు ఎండిపోయి ,రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు కరెంట్ అందించాలని ఒక ప్రకటలో ప్రభుత్వాన్ని కోరారు.

# మాదాపూర్ లక్కీ రెస్టారెంట్ ఘటనపై పోలీసుల వివరణ....

## రెండు కేసులు నమోదు...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ పిల్లర్ నెం.1723 వద్ద ఉన్న లక్కీ రెస్టారెంట్ వద్ద జరిగిన ఘర్షణకు సంబంధించి వివరాలను మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయ్యాయని ఎస్హెచ్ఓ కే.వి. సుబ్బారావు తెలిపారు. మొదటి కేసు వివరాలు: గత కొన్ని సంవత్సరాలుగా లక్కీ రెస్టారెంట్ నిర్వహిస్తున్న మహమ్మద్ మన్సూర్ అలీకి అక్టోబర్ 3న తన వర్కర్ అలీ నుండి ఫోన్ వచ్చింది. కొందరు వ్యక్తులు రెస్టారెంట్ ఆవరణను ధ్వంసం చేస్తున్నారని తెలపడంతో మన్సూర్ తన భార్య రెహానా బేగంతో కలిసి అక్కడికి చేరుకున్నారు. అక్కడ హరి, రవి తదితరులు కొందరు మహిళలతో కలిసి జేసీబీతో పాన్ షాప్, టీ పాయింట్, బేకరీలను ధ్వంసం చేస్తున్నారని, అడ్డుకోబోయిన తమను దుర్భాషలాడి బెదిరించారని, మహిళలు రెహానా బేగంపై దాడి చేశారని, వీడియో తీస్తుండగా మొబైల్ లాక్కునేందుకు ప్రయత్నించారని మన్సూర్ ఫిర్యాదు చేశారు. దీనిపై భవన యజమానులైన హరి, రవి తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్హెచ్ఓ తెలిపారు.

**రెండో కేసు వివరాలు - అసలు వివాదం అద్దె గొడవే:....**

విచారణలో ఇది యజమాని-అద్దెదారుల మధ్య అద్దె వివాదంగా తేలిందని ఎస్హెచ్ఓ తెలిపారు. లక్కీ రెస్టారెంట్ నిర్వాహకుడు మన్సూర్ గత కొన్ని నెలలుగా అద్దె చెల్లించడం లేదని, లీజు అగ్రిమెంట్ గడువు ముగిసినా ఖాళీ చేయడం లేదని యజమానులు డాక్యుమెంట్లతో సహా ఫిర్యాదు చేశారు. అద్దె విషయంలోనే అప్రోచ్



రోడ్డు వద్ద ఘర్షణ జరిగిందని తెలిపారు. అలాగే అక్టోబర్ 3న రాత్రి 00:10 గంటలకు ఇండియన్ పెట్రోల్ పంప్ వద్ద నైట్ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు వాహనాన్ని మన్సూర్ తన భార్య, అనుచరులతో కలిసి అడ్డుకుని రోడ్డుపై కూర్చుని ట్రాఫిక్ కు అంతరాయం కలిగించి విధులకు ఆటంకం కలిగించారని, దీనిపై మన్సూర్ తదితరులపై మరో కేసు నమోదు చేశామన్నారు.

**FSSAI లైసెన్స్ సస్పెండ్:**

ఫుడ్ సేఫ్టీ, హైజీన్ లోపాల కారణంగా లక్కీ రెస్టారెంట్ ఖీూాూ× లైసెన్స్ ను 26.09.2026న అధికారులు సస్పెండ్ చేశారని కూడా ఎస్హెచ్ఓ వెల్లడించారు. రెండు కేసుల్లోనూ దర్యాప్తు కొనసాగుతోందని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్హెచ్ఓ కే.వి. సుబ్బారావు తెలిపారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో అంతర్జాతీయ పాదరస సదస్సు

**ప్రపంచ పాదరస కాలుష్యంపై 26 దేశాల ప్రతినిధుల చర్చలు**

**అక్టోబర్ 4 నుంచి 9 వరకు ఐసీఎంజీపీ-2026**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 04:** ప్రపంచవ్యాప్తంగా పాదరస కాలుష్యంపై శాస్త్రీయ పరిశోధనలు, విధానాలు, పర్యావరణ పరిరక్షణపై చర్చించేందుకు 17వ అంతర్జాతీయ పాదరస కాలుష్య సదస్సు (ఐసీఎంజీపీ-2026) ఆదివారం హైదరాబాద్‌లోని భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్)లో ప్రారంభమైంది. అక్టోబర్ 4 నుంచి 9వ తేదీ వరకు జరిగే ఈ సదస్సుకు 26 దేశాల నుంచి శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, పరిశోధకులు, శాస్త్రీయ ప్రచురణ సంస్థలు హాజరవుతున్నారు. భారత్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు "మినమాటా ఒప్పందం అమలుకు పదేళ్లు.. విజయాలు, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ" అనే అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా నిర్ణయించారు. పాదరస కాలుష్యం వాతావరణం, సముద్రాలు, నదులు, అడవులు, జీవవైవిధ్యం, ఆహార గొలుసు, మానవ ఆరోగ్యంపై చూపే ప్రభావాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్, సదస్సు చైర్ ప్రొఫెసర్ అసిఫ్ ఖురేషీ మాట్లాడుతూ పాదరసంపై శాస్త్రీయ అవగాహనను మరింత విస్తరించడంతో పాటు ఆసియా, గ్లోబల్ సౌత్ దేశాల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని తెలిపారు. మరో సదస్సు చైర్ డాక్టర్ జగన్నాథ్ బిస్వకర్మ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలను విధాన నిర్ణయాలు, కార్యాచరణతో అనుసంధానించడం ప్రస్తుత అవసరమని పేర్కొన్నారు. మినమాటా ఒప్పందం అమలు, పాదరస ఉద్గారాల నియంత్రణ, పర్యవేక్షణ, మానవ ఆరోగ్యం, జీవవైవిధ్యం, సౌందర్య సాధనాల్లో పాదరసం, చిన్న తరహా బంగారు గనుల పరిశ్రమ, చమురు--గ్యాస్ రంగం, ఆయుర్వేద మందుల్లో పాదరసం--సీసం, తడిబయళ్లు తదితర అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ), ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ప్రతినిధులు కూడా సదస్సులో పాల్గొంటున్నారు. పాదరస కాలుష్యంతో తీవ్రంగా ప్రభావితమైన జపాన్‌లోని మినమాటా ప్రాంతం నుంచి ప్రతినిధులు హాజరుకానుండగా, మినమాటా వ్యాధి బాధితుల అనుభవాలను కూడా సదస్సులో ప్రస్తావించనున్నారు. శాస్త్రీయ పరికరాల తయారీ సంస్థలు, అంతర్జాతీయ శాస్త్రీయ ప్రచురణ సంస్థలు కూడా సదస్సుకు సహకరిస్తున్నాయి. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతో పాటు తెలంగాణ ప్రభుత్వం ఈ సదస్సుకు మద్దతు అందిస్తున్నాయి. పాదరస పరిశోధనలో విశేష సేవలందించిన ప్రొఫెసర్ మే ఎస్. గస్టిన్‌కు జీవితకాల సాఫల్య పురస్కారం, డాక్టర్ కింగ్‌రూ వూకు ఎమర్జింగ్ రీసెర్చర్ అవార్డును అందించనున్నారు. విద్యార్థులు, యువ పరిశోధకులకు ట్రావెల్ అవార్డులతో పాటు అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలకు అవకాశం కల్పిస్తున్నారు. 1990 నుంచి అంతర్జాతీయ పాదరస పరిశోధన, విధానాలపై సదస్సులు నిర్వహిస్తున్న ఐసీఎంజీపీ తొలిసారిగా భారత్‌లో జరుగుతుండటంతో హైదరాబాద్ వేదికగా ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. శాస్త్రం, సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, విధాన నిర్ణయాలను అనుసంధానిస్తూ పాదరస కాలుష్య నియంత్రణకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడమే సదస్సు ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.






# అనంతగిరి ప్రమాద బాధిత కుటుంబాలకు ఆదర్శ్ రెడ్డి ఆర్థిక సహాయం

**కాసారం గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం**

**నలుగురు కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 04:** వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పరామర్శించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని కాసారం గ్రామానికి చేరుకున్న ఆయన.. మృతుల్లో ముగ్గురు అదే గ్రామానికి చెందినవారు కావడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రమీలా, యాదమ్మ, మాల పద్మ, పద్మమ్మ మృతి చెందారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఆదర్శ్ రెడ్డి, విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తనవంతు సహాయంగా నలుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలతో పాటు గాయపడిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచి, తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆదర్శ్ రెడ్డి కోరారు.



ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతు మహాసభలను జయప్రదం చేయండి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మహాసభల విజయవంతానికి మద్దతుగా కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి విరాళాల సేకరణ చేపట్టారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి 80 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వీర తెలంగాణ పోరాటానికి కేంద్రంగా నిలిచిన నల్లగొండలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆరోపించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల వల్ల పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, ధాన్యాలు, పాల ఉత్పత్తులు తక్కువ సుంకాలతో దేశంలోకి దిగుమతి అయితే భారత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ధాన్యం నిల్వ సౌకర్యాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా



వ్యవసాయ రంగంలో గుత్తాధిపత్యానికి అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, వ్యవసాయానికి సబ్సిడీలు పెంచాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం, డిమాండ్ల సాధన కోసం ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేసేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు హార్దిక సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్, దొండ వెంకన్న , యాదయ్య , మహేందర్ తదితరులున్నారు.

# ఇర్ఫానీ దర్గా 24వ ఉర్సు ఉత్సవాల్లో జగ్గారెడ్డి

**ప్రత్యేక ప్రార్థనలు చేసిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**ఖవ్వాలి కార్యక్రమానికి హాజరై కళాకారులకు కానుకలు అందజేత**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 04:** సంగారెడ్డి పట్టణ శివారులోని ఇర్ఫానీ దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉర్సు ముగింపు సందర్భంగా దర్గాలో ప్రత్యేక దీపారాధన, ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉర్సు ముగింపు కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలి కార్యక్రమంలో పాల్గొని కళాకారులకు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దర్గాలకు కులమతాలకు అతీతంగా ప్రజలు తరలివస్తారని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్ కుమార్, దర్గా నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఎంసిహెచ్ ఆర్ డి లో శిక్షణ పొందుతున్న గ్రూప్ 1, 2 అధికారులు



**వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 04:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని ఆదివారం హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న గ్రూప్ 1, 2 అధికారులు భారత్ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయంను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, ఎంసిహెచ్ఆర్డి అధికారులు, శ్రీనివాస్, టూరిస్ట్ పోలీసులు బద్రు, శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమ్మ జ్ఞాపకార్థం దివ్యాంగులకు నిత్యావసరాల సరుకుల పంపిణీ





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 04:** పటాన్‌చెరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కంజర్ల మల్లారెడ్డి గార్డెన్‌లో ఆదివారం దివంగత కళావతి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు నర్సింహారెడ్డి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర వైకల్యంతో ఉన్న 30 మంది దివ్యాంగులకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎండీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ మాట్లాడుతూ.. అమ్మ జ్ఞాపకార్థం తమలాంటి దివ్యాంగులకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం అభినందనీయమన్నారు. దివ్యాంగులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన నర్సింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వారి బంధువులు కూడా తమ వంతు సహాయాన్ని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాపూ వెంకన్న, సీనియర్ వాలంటీర్ వెంకోబ, సాయిలు, శేఖర్, మహేష్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.